

నటరత్న యన్.టి. రామారావు నటించిన
లక్ష్మీ విష్ణు ప్రొడక్షన్స్
సూపర్‌మేన్
స్క్రీన్‌ప్లే దర్శకత్వం: వి. మధుసూదనరావు
నిర్మాత: ఆర్. గోపాల్
సంగీతం: చక్రవర్తి

నటీ నటులు :

విశ్వ విఖ్యాత నట సార్వభౌమ

పద్మశ్రీ డా॥ యన్. టి. రామారావు

కుమారి జయప్రద

గీత .... జయమాలిని .... సత్యనారాయణ .... అల్లురామలింగయ్య .... త్యాగరాజు

చక్రపాణి .... సిలోన్ మనోహర్ .... పండరీబాయి .... అన్నపూర్ణ

మాష్టర్ రాజు .... జి. యన్. స్వామి వగైరా

అతిధినటుడు : కాంతారావు

.... పాటలు ....

శ్లోకం

రచన : ఆచార్య ఆత్రేయ
పాడినవారు : పి. సుశీల

ఆంజనేయ మతిపాటలాననం
కాంచనాద్రి కమనీయ విగ్రహం
యత్ర యత్ర రఘునాథ కీర్తనం
తత్ర తత్ర కృతమస్తకాంజలిం
బాష్పవారి పరిపూర్ణ లోచనం
భావయామి పవమాన నందనం —

పాట : 1

రచన : ఆచార్య ఆత్రేయ
పాడినవారు : పి. సుశీల

పల్లవి శ్రీ ఆంజనేయా – ప్రసన్నాంజనేయా
శ్రీరామ పదపద్మ సేవా ప్రమేయా
మాం పాహి పాహి – మాం పాహి పాహి
తతో రావణ నీతాయా స్సీతాయా శత్రుకర్శనః
ఇయేష పదమన్వేష్టుం – చారణా చరితే పధి–
చరణం:సుందరమైనది – సుందరకాండ
సుందర కాండకు నీవే అండ
వారధి దాటి సీతను చూచి
అంగుళినొసగి లంకను కాల్చిన
నీ కథ వింటే మాకు కొండంత బలమంట
॥శ్రీ ఆంజనేయ॥

శ్లోకం : తత స్తం ప్రస్థితం సీతా వీక్షమాణా పునఃపునః
భర్తృ స్నేహాన్వితం వాక్యం హనుమ స్తమభాషత
చరణం: శ్రీ రఘురాముని ఓదార్చినావు –
వానర సైన్యాన్ని సమకూర్చినావు –
నీ సాయముంటే నిరపాయమేనని –
మిగ్గన నన్ను ఏదరి చేర్చేవు–నానమ్మికవమ్మైతే
నాగతి ఏమౌనో ....

చరణం:దుష్టశిక్షకా – శిష్టరక్షకా –
ధర్మపాలక – ధైర్య దీపికా
జ్ఞాన కారకా విజయదాయకా –
నిన్ను కానకా – నేను లేనిక
జయకర – శుభకర – వానర – ధీవరా

యినకుల భూవర కింకరా
రిపు జన నిత్య భయంకరా –
రావేరా – దరిశన మీవేరా –
రావేరా – దరిశన మీవేరా ....

పాట 2 రచన : వేటూరి సుందరరామమూర్తి
పాడినవారు : పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

పల్లవి : అది గదిగదిగద్దో అట్టా సూడమాక –
నన్నూ – సంపమాక
అట్టచూడమాకా నన్ను సంపమాక–
చూపుల్తో చుట్టేసి చుట్టానివై పోయి
నా దుంప తెంపమాక – ॥అదిగదిగద్దో॥

చరణం 1 అతను : నీ చూపు తగులుతుంటే –
నా చురుకు పెరుగుతుంటే –
నీ తీపి తగులుతుంటే – నా చేను చెరుకు పంటే–
నీ కొంగు తగల నీక – నా కొంప మునగ నీక –
ఆమె : నా గొప్ప ఏముంది పిల్ల మగడా....
యీడొచ్చి చేసింది యింత రగడా....
చాకులాంటి చిన్నవాడు కత్తిలాంటి – కన్నేసి –
కాజేసి వెన్న మీగడా ॥అదిగదిగదిగద్దో॥
ఆమె : నీ చిలిపి కథలు వింటే నీ వలపు కలలు కంటే
నీ పడుచు పరువు వింటే–నా నిదరే చెదురుతుంటే
నీ ముద్దు ముదరనీక – నా పొద్దు పొడవనీక
అతను : నా తప్పుయేముంది అమ్మకూతురా –
తొలి సూపు రేపింది యింతతొందరా
వెన్నెలాంటి కన్నెపిల్ల మల్లెపూలు మాటేసి
చేసింది – జంట జాతర ॥అదిగదిగద్దో॥

పాట 3 రచన : వేటూరి సుందరరామమూర్తి
పాడినవారు : పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

పల్లవి: అతను: చినుకు చిటుకేసిందీ–చూపు చురకేసిందీ....
పైట ఎగరేసిందీ – పడుచుగొడుగేసిందీ....
ఆమె : వానొస్తే హోయ్ హోయ్ వయసుల్లో___
వాటేస్తే హోయ్ హోయ్ అల్లోమల్లో
॥చినుకు చిటికేసింది॥
అతను : ఆ చినుకూ నీ ఒణుకు కసి కసిగా కవ్విస్తుంటే
నా కన్నూ నీచూపు చలి చలిగా కల గంటుంటే

ఆమె : మునుపెన్నడూ లేని ముసురేదో పడుతుంటే
అసలే మతి పోతుంటే-అందులో జతపడుతుంటే
అతను: చిలికి చిలికి గాలివానసందడిలో
వలపు తడిసి మోపెడైన అలజడిలో
॥చినుకు చిటుకేసింది॥
ఆమె : ఆ తడుపూ నీ పిలుపూ తడిపొడిగా ఒకటవుతుంటే
నా పెదవి నీముద్దు తడబడుతూ ముడి పడుతుంటే
అతను: నిరుడెన్నడూ లేని మరులేవో పుడుతుంటే
మనసే నసపెడుతు ంటే_అందమే బుసగొడుతుంటే
ఆమె : ఒదిగి ఒసిగి ఒక్కరైన యిద్దరిలో
ఉడిగి మడిగి వుండలేని అల్లరిలో
॥చినుకు చిటుకేసింది॥
పాట 4 రచన : వేటూరి సుందరరామమూర్తి
పాడినవారు : పి. సుశీల, ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం
అండ్ కోరస్
ఆమె : హాహాహా ...
సూపర్ మాన్ మేన్ మెన్..లాలలలా ... లలలలా..
సూపర్ మాన్ మేన్ మెన్ .... సూపర్ మెన్ ....
మెన్ మెన్ మెన్ ....

సూపర్ మాన్ మెన్ మెన్ సూపర్ మేన్
మేన్ మేన్
ఆమె : పల్లవి : చిరు చిరు ఛం ఛం చికిజా ఛంఛం
అతను : మబ్బుల్లో చంద్రమ్మా చంద్రమ్మా చంద్రమ్మా
చంద్రమ్మా చంద్రమ్మా
కోరస్ : లలలలా.... మెలికలు తిరిగే మెరుపమ్మా
మెరుపమ్మా మెరుపమ్మా -
మెరుపుకు పురుముకు పెళ్ళమ్మా -
బుల్లెమ్మా బుడతమ్మా బుజ్జి... బుల్లి....
ఆమె: మబ్బుల్లో చంద్రయ్యా చంద్రయ్యా చంద్రయ్యా-
కోరస్ : లలలాలలలా....
ఆమె : మగరాయుడివి నువ్వయ్యా నువ్వయ్యా -
మెరుపుతో పురుముకు పెళ్ళయితే
వానయ్యా, వరదయ్యా పరదయ్యా, వానయ్యా -
చరణం : హాహాహా .... హాహాహా ....
ఆమె : లాగు పైకిలాగు.... నేను నీలో ఒదిగే లాగు....
లలలలా ....
అతను : పాకు పైకిపాకు.... నరనరాల్లో ఇమిడేలాగు....
లలలలా ....

ఆమె . ఆగు కాస్త ఆగు జోరు చూస్తే
గుండెలు జారు....లలలలా....

అతను : జారు అలా జారు....జారడంలో
వుంది జోరూ....లలలలా....

ఆమె : వయసే వయసును లాగేది....మనసే పిదపే
జారేది....

అతను . నేను నీకు వయసంట....నువ్వే నాకు మనసంట

ఆమె : ఇకలేదంట మనసరి జంట....మనమే మనమంటా
॥చికు చికు భం....భం....॥

అతను : కాస్త ముద్దు చేస్తా - ఇంకా కాస్తని
మారాం చేస్తా....లాలలలా

ఆమె ; ఇస్తా కొసరు ఇస్తా-ఆగు కాస్తని ఆటాడిస్తా -
లలలలా....

అతను : వస్తా ఎదురు వస్తా....వచ్చి వచ్చి దూసుకుపోతా
లలలలా....

ఆమె : చూస్తా....అదీ చూస్తా....చూసి చూసీ
హత్తుకుపోతా లలలలా...

అతను ; చొచ్చుకుపోయే వయసుంది - దూసుకుపోయె
దుడుకుంది -

ఆమె : పచ్చిగ చెప్పాలనుకుంది-పక్కకు రమ్మని పిలిచింది

అతను : పక్కకువస్తే ఏదీ పక్కని ఫక్కున నవ్వింది

పాట : 5 రచన : వేటూరి సుందరరామమూర్తి

పాడినవారు : పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

పల్లవి: శ్లమశ్లమ దత్తాంక మలేషియా - కాము సుంగో
చంతే
కోటలో పాగా వేసుకోబాగా - మనసులో జాగా
వుందిలే రోజా ॥శ్లమ శ్లమ॥

చరణం:ఆడేపాడే వయసల్లాడే - నినుచూచిన మరునాడే
డీడీ డిక్కని యీడూ జోడూ కలిపిందియీనాడే....

అతను: తాడో పేడో తేల్చుకుంటా నీతో ఇక నేనే....
పడుచుతనంలో పడుగూ పేకా అల్లేస్తా నీతోనే

ఆమె : హాంగ్ కాంగ్ లో హాయి హాయిగా___

అతను : సింగపూర్ లో పగలు రేయిగా___

ఆమె : నీతో వస్తా కులాసాలెన్నో చేస్తా

అతను : నిన్నే చూస్తా విలాసాలెన్నో చూస్తా___
యీ వింతేమిటో నీ అంతేమిటో....

చూస్తా చూస్తా చూపులోనే....
వన్నె చిన్నె లన్నీ దోస్తా—
అతను : కోటలో పాగా వేసుకో బాగా—
మనసులో జాగా వుందిలే రాజా —
ఆపు మచ్చం బడాం కోసాయంగ్....
చరణం : మల్లెలు పూసే మనసిస్తావా మలేషియా చినదానా
హిందుస్థానీ రాగాలెన్నో పలికిస్తా నీ మేన
ఆమె : వలపు తేనెలు చిలికే మాటిస్తావా తెలుగువారి
చినవాడా ....
విటారుగా యీ హవాయ్ గిటార్ని మీటిచూడు
యీ వేళ.
అతను : వలపు తీసుకో తీయ తీయగా—
ఆమె : కలిపి చేసుకో పాట నీదగా—
అతను: పాలే చాలు నీ మురిపాలే చాలు.
ఆమె : పాలే చాలు నీ మురిపాలే చాలు
ఆమె : ఆ గోలేమిటో నీ గోడవేమిటో - చూస్తా చూస్తా
చూపుల్లోనే....
వాహూ తీహూ నెలాగేస్తా— ॥కోటలో పాగా॥

ఆమె : శ్లమ శ్లమ దత్తాంక మలేషియా-కామూసుంగో
చంతే....
అతను: శ్లమ శ్లమ దత్తాంక మైయిండియా కాముసుంగో
చంతే....
ఆమె : శ్లమ శ్లమ దత్తాంక మలేషియా - కాముసుంగో
చంతే....
అతను : శ్లమ శ్లమ దత్తాంక మై ఇండియా కామాసుంగో
చంతే.

పాట 6 రచన : వేటూరి సుందరరామమూర్తి
పాడినవారు : పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం
పల్లవి : హలో.... ఆమె : హలో....
ఆమె: మెత్తని కౌగిట హత్తుకుపోయే ఎదలో వింతచప్పుడు
అతను: వెచ్చని ఒడిలో విచ్చలవిడిగా ఏదో కొత్త చప్పుడు
ఎందుకో చప్పుడు చెప్పనా ఇప్పుడు
గుట్టుగా వుంచుకో గుండెలో చప్పుడు.
చరణం : మాటలు చేసే చప్పుడు వెనక మనసుంటుంది
మౌనంగా అది చేసే చప్పుడు గానమవుతుంది -
అతను : ఆ గానంలో లీనమై ఆ రాగంలో అనురాగమై

ఆమె : నువ్వే నా లోకమై....
అతను : నీతో నేనేకమై
ఆమె : వుండమనీ వుండి పొమ్మనీ – ఎప్పుడూ
ఒకటే చప్పుడు
అతను : ఒకటే చప్పుడు ఒకటే చప్పుడు
ఒకటే చప్పుడు ఒకటే చప్పుడు ॥మెత్తనికౌగిట॥
చరణం : పెదవులు చేసే చప్పుడు వెనక ముద్దు వుంటుంది
ముద్దరపడితే పుట్టుమచ్చలా మాయనంటుంది
ఆమె : ఈ అందాలే బంధమై వాడని మల్లెల గంధమై....
అతను : నేనే నీ సొంతమై....
ఆమె : నువ్వే నా వసంతమై....
అతను : వుండమనీ వుండిపొమ్మనీ ఎప్పుడూ
ఒకటే చప్పుడు
ఆమె : ఒకటే చప్పుడు ఒకటే చప్పుడు ఒకటే చప్పుడు–
అతను : ఒకటే చప్పుడు ॥మెత్తని కౌగిట॥

పాట : 7 రచన : వేటూరి సుందరరామమూర్తి
పాడినవారు : పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం
పల్లవి: కన్ను కొట్టెయ్యనా.... నిన్ను కట్టెయ్యనా....
ప్రేమ పుట్టిందని.... పెద్ద ఒట్టెయ్యనా....
॥కన్ను కొట్టెయ్యనా॥
చరణం:నన్ను కలిసేందుకే.... నువు పుట్టావులే.
నిన్ను వలచేందుకే.... నేను పెరిగానులే—
అతను : నీ అందాలనే తాగేస్తానులే
నీ అంతేమిటో తాగేస్తానులే....
ఆమె : మల్లెపూలేసి.... మంతరాలేసి మనసు రాబట్టనా
అతను : మంత్రమే వేసి మాయచేసేసి మతిని పోగొట్టనా
॥కన్ను కొట్టెయ్యనా॥
ఆమె : ఒడ్డు పొడుగున్నది అగ్గి పిడుగన్నది—
నీ ఒడుపుల్లో పడలేని గొడవున్నది.
అతను : మేడి పండంటిది ఓ మెరుపున్నది –
నీ వలపుల్లో కనరాని వలపున్నది
ఆమె : ప్రేమ శృతి మించి తేనెలో ముంచి
నిన్ను బులిపించనా....
అతను : ఆటకట్టించి అటక ఎక్కించి
కన్ను తెరిపించనా ॥కన్ను కొట్టెయ్యనా॥

సాంకేతిక నిపుణులు !

కథ	ఆర్. కె. ధర్మరాజు
మాటలు	ఆచార్య ఆత్రేయ
పాటలు	ఆచార్య ఆత్రేయ, వేటూరి సుందరరామమూర్తి
సంగీతం	చక్రవర్తి
నేపథ్యం	సుశీల - బాలసుబ్రహ్మణ్యం
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫి	కె. యస్. ప్రసాద్
కళా దర్శకత్వం	యస్. కృష్ణారావు
ఎడిటింగ్	డి. వెంకటరత్నం
నృత్యం	సలీం
మేకప్	సాంబయ్య, ముత్తు, వెంకటేశ్వరరావు
కేశాలంకరణ	కమల, ఖాజా

స్టంట్	సాంబశివరావు, పరమశివం, రాజు
స్టిల్స్	ఆర్. ఎస్. నాగరాజారావు
స్టూడియోస్	వాహిని, ఎ. వి. యం, సత్యా
ప్రాసెసింగ్	ప్రసాద్ కలర్ లేబొరేటరీ
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్	బి. సుబ్బారావు
అసోసియేట్ డైరెక్టర్	బొల్లిముంత మధుసూధనరావు
అసిస్టెంట్ డైరెక్టర్	పలివెల ప్రసాదరావు
పబ్లిసిటీ	ఈశ్వర్
ప్రెస్ పబ్లిసిటీ	జగపతి ఎడ్వర్ టైజర్స్
కో-డైరెక్టర్	సి. వి. రమణ

శ్రీ పద్మనాభ ప్రింటింగ్ వర్క్స్, విజయవాడ 3


నటరత్న యన్.టి. రామారావు నటించిన
లక్ష్మీ విష్ణు ప్రొడక్షన్స్
సూపర్ మేన్
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: వి. మధుసూదనరావు
నిర్మాత: ఆర్. గోపాల్
సంగీతం: చక్రవర్తి